PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

గురువారం 16-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 221 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# అంబేద్కర్‌కు మోడీ నివాళులు

## దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి అపూర్వమని వెల్లడి



డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణ దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.మరోవైపు అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సిఎం రేవంత్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహా వివిధ రాష్ట్ర ప్రముఖ నేతలు నివాళులు అర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అలాగే అంబేద్కర్ వాదులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయణ్ని గుర్తు చేసుకుంటున్నారు

# ఇకపై లోక్‌సభలో 850 స్థానాలు..?

నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ నెల 16న రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. ఈ రెండింటి గురించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. ఆ ప్రతులను వారికి పంపింది. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన బిల్లు ప్రతిపాదనల ప్రకారం.. రాష్ట్రాల్లో 815 వరకు లోక్‌సభ స్థానాలు పెంచనున్నారు. కేంద్ర పాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుంచి 850కి చేరొచ్చని తెలుస్తోంది. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేసి చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు తెలుస్తోంది.

2లో..



# వైకాపా ఉన్మాదం..

## ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది



అమరావతి: జగన్ ఏం చెబితే అది చేస్తాం.. ఆత్మాహుతి దళంగా పనిచేస్తామంటున్నవారు నాయకులా..? లేక ఉగ్రవాదులా? అని మంత్రి పార్థసారథి మండిపడ్డారు. రాష్ట్ర వినాశనం కోరుకుంటున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. "అగ్రనాయకత్వం ఆలోచనలో తప్పు ఉంటే చర్చించాల్సింది పోయి.. గుడ్డిగా అనుసరిస్తారా? అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడమే వైకాపా పనిగా పెట్టుకుంది. రాష్ట్రంలో వైకాపా ఉన్మాదం.. ఉగ్రవాదం కంటే ప్రమాదకరంగా మారింది. వైకాపా హయాంలో అరాచక పాలన సాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. అభివృద్ధి కంటే.. విధ్వంసానికి ప్రాధాన్యత ఇచ్చింది" అని మండిపడ్డారు.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి



దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు.

2లో..

# నీటికుంటలో పడి ఇద్దరు చిన్నారుల మృతి



యర్రగొండపాలెం: మార్కాపురం జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. నీటికుంటలో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. యర్రగొండపాలెం మండలం బోయలపల్లిలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను శశి(12), దీపక్(10)గా గుర్తించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

2లో..

# పాతర ఏరివేత అంత సులువుకాదు!



2లో..

# ఆర్టీసీలో సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం



2లో..

# కాంగ్రెస్ పార్టీయే తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసింది: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: తెలుగు ప్రజలను కాంగ్రెస్ పార్టీయే బంట్రోతులుగా చూసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆక్షేపించారు. అంజయ్య, ఇతర సీఎంలను కాంగ్రెస్ పెద్దలు ఎలా అవమానించారో ప్రజలు గమనించారని అన్నారు.



2లో..




# నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

## స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అనిత నివాళి

నాతవరంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాతవరం, గొలుగొండ, కేడీ పేట ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను నేతలు ప్రారంభించారు. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ పక్రియను స్పీకర్, హోంమంత్రి ప్రారంభించారు. హోం మంత్రిగా ఎలా ఉండాలో అనిత నిరూపించారని, అసెంబ్లీలో కూడా ఆమె ప్రసంగాలు అందరికీ అర్థమయ్యేలా స్పష్టంగా ఉంటాయని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. అయ్యన్నపాత్రుడు తన రాజకీయ గురువని, ఆయన ప్రోత్సాహంతోనే తాను ఈ స్థాయికి చేరానని హోం మంత్రి వంగలపూడి అనిత భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు.



# తెలంగాణలో దారెత్తిస్తున్న ఎండలు



# పులివెందులలో గంజాయి, నాటుసారా విక్రయాలు..

## 18 మంది అరెస్టు



పులివెందుల: కడప జిల్లా పులివెందులలో గంజాయి, నాటుసారా విక్రయిస్తున్న 18 మందిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 15 కిలోల గంజాయి, 110 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు వివరాలను జిల్లా ఎస్పీ విశ్వనాథ్ మీడియాకు వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడిన వారిలో వివేకా హత్య కేసులో పలుమార్లు సీబీఐ విచారణ ఎదుర్కొన్న భరత్‌కుమార్ యాదవ్ కూడా ఉన్నాడు. వైకాపా హయాంలో తుపాకీ లైసెన్స్ కలిగి, ఒకరిని కాల్చి చంపిన కేసులో భరత్ నిందితుడు.

# సంపాదకీయం

## అంబేడ్కర్ తొలి ప్రధాని అయివుంటే...

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, భారత్ కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు, నాగరికత పునర్నిర్మాణ అంచులపై కూడా నిలిచింది. అలాంటి సమయంలో నాయకత్వం కేవలం పరిపాలనను మాత్రమే కాకుండా దేశ స్వరూపాన్ని, భవిషత్తును నిర్ణయిస్తుంది. ఆ సమయంలో జవహర్‌లాల్ నెహ్రూ పదవిలోకి వచ్చారు. కానీ అదే కాలంలో అత్యంత నిర్మాణాత్మకంగా ఆలోచించే మరో మహత్తర మేధస్సు అధికారానికి దూరంగా నిలిచింది. అది డా. బి.ఆర్.అంబేడ్కర్. ఆయన కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు, భారతదేశాన్ని ఒక సంక్లిష్ట జీవిగా అర్థం చేసుకున్న తత్వవేత్త, సామాజికంగా విభజితమైన, ఆర్థికంగా అసమానమైన, వ్యూహాత్మకంగా బలహీనమైన దేశంగా చూశాడు. ఆయన దృష్టి అలంకారాత్మకమైనది కాదు; అది పునాది స్థాయిలో ఉన్నది. ఆయన భారతదేశపు తొలి ప్రధానమంత్రిగా ఉంటే, ఈ గణతంత్రం కేవలం స్వేచ్ఛా దేశంగా మాత్రమే కాకుండా, ఈ రోజుకి ఒక ప్రపంచ శక్తిగా ఎదిగేది. ఇప్పుడు భారత్ విభజన, దాని వల్ల ఏర్పడ్డ నిరంతర సమస్యలను పరిశీలిద్దాం.

స్వతంత్ర భారతదేశం ఎదుర్కొన్న మొదటి, అత్యంత కీలక సమస్య విభజనే. అనేకమంది నాయకులు దీనిని భావోద్వేగపూరితంగా, ఒక విషాద ఘట్టంగా చూశారు. కానీ అంబేడ్కర్ దీనిని విశ్లేషణాత్మకంగా చూశారు. తన ‘ఖ్రుఔఎుఅ శీఙ్ట్రవ ఖ్రుఱుఱఔఅశీఅ శీట ×అఎఱు’ అనే గ్రంథంలో, ఆయన ఒక కఠినమైన, అవసరమైన ప్రశ్నను లేవనెత్తారు: తమను తాము వేర్వేరు జాతులుగా భావించే రెండు సమూహాలు నిరంతర ఘర్షణ లేకుండా కలిసి జీవించగలవా? ముస్లింలకు ప్రత్యేక దేశం కోసం జిన్నా చేసిన డిమాండ్‌ను అంబేడ్కర్ అనివార్యంగా మాత్రమే కాకుండా, ఒక అవకాశంగా కూడా చూశారు. కానీ చరిత్రలో చోటుచేసుకున్న అస్తవ్యస్తతకు బదులుగా, అంబేడ్కర్ పథకం ప్రకారం వ్యవహరించేవారు. తొందర పాటుతో జరిగిన విభజనకు బదులుగా, ఆయన దశలవారీ మార్పును నిర్దేశించేవారు. 1) హడావిడిగా కాకుండా రెండు నుంచి మూడు సంవత్సరాల ప్రణాళికబద్ధంగా విభజన జరిగేది. 2) స్పష్టమైన సరిహద్దుల నిర్ధారణ జరిగేది. 3) భూభాగ విభజన, ఆస్తుల విభజన జనాభాకు అనుగుణంగా ఉండేది. ఉదాహరణకు విభజన సమయంలో భారత్‌లోని మొత్తం ముస్లిం జనాభాలో కేవలం 60శాతం పాకిస్థాన్‌లో స్థిరపడ్డారు, కాని 40శాతం భారత్‌నే ఎంచుకున్నారు. 3) ముఖ్యంగా ఆయన భారత్--పాకిస్థాన్ మధ్య సంపూర్ణ జనాభా మార్పిడిని గ్రీకు--టర్కీ నమూనాలో ప్రతిపాదించారు. దీని ద్వారా దీర్ఘకాలిక సామాజిక అస్థిరతను నివారించవచ్చని ఆయన నమ్మారు. లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం, కోట్ల మంది నిరాశ్రయులుకావడం వంటి విషాదాలు గణనీయంగా తగ్గేవి. విభజన తాత్కాలిక బాధ, దీర్ఘకాల లబ్ధిగా మారేది.

అంబేడ్కర్ ప్రధానమంత్రిగా జమ్మూ--కశ్మీర్‌ను తక్షణం, పూర్తిగా రాజ్యాంగపరంగా ఏకీకృతం చేసేవారు. దీర్ఘకాల అంతర్జాతీయీకరణ, అనిశ్చితి ఉండేవి కాదు. ఆర్టికల్ 370 వంటి ప్రత్యేక హోదాను అంగీకరించేవారు కాదు. మొత్తం కశ్మీర్ భారతదేశంలో ఒక సాధారణ రాష్ట్రంలా కలిసిపోయేది.ఆర్థిక శాస్త్రవేత్తగా, జల విధాన నిపుణుడిగా, ఆయన నదులను జాతీయ శక్తి సాధనాలుగా చూశారు. ఇండస్ నదులపై ప్రవాహ వినియోగాన్ని గరిష్ఠంగా పెంచేవారు, ముందుగానే సాగునీటి మౌలిక సదుపాయాలను నిర్మించేవారు, ఏ ఒప్పందాన్నైనా పరస్పర ప్రయోజనం--వ్యూహాత్మక లాభాల ఆధారంగా చర్చించేవారు. ఆయన దృష్టిలో నీరు కేవలం జలశక్తిగా కాకుండా దేశానికి సైనిక శక్తిగా మార్చేవారు. నదుల అనుసంధానం, అలానే అంతర్రాష్ట్ర నీటి తగాదాలు లేకుండా ఒక స్పష్టమైన జాతీయ విధానం అమలు చేసేవారు.టిబెట్‌ను ఒక బఫర్ ప్రాంతంగా కోల్పోవడం వల్ల కలిగే పరిణామాలను అంబేడ్కర్ ముందుగానే అంచనా వేశారు. టిబెట్ స్వతంత్రత కోల్పోతే, భారతదేశం చైనాతో ప్రత్యక్ష ఒత్తిడిని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఆయన విధానం చైనా విస్తరణకు వ్యతిరేకంగా బలమైన రాజనీతి చర్యలు తీసుకునేందుకు, టిబెట్ స్థితిని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించడం అయ్యేది. అలాగే నేపాల్--మయన్మార్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యాలు లేదా ఏకీకరణ ద్వారా ఒక రక్షణ వలయాన్ని సృష్టించేవారు.

విభజనతో భారతదేశం సెంట్రల్ ఆసియాతో తన సంబంధాన్ని కోల్పోయింది. ఇది అంబేడ్కర్ అంగీకరించేవారు కాదు. ఆయన ఆర్థిక భౌగోళిక దృష్టిలో, సరిహద్దు ప్రాంతాల ద్వారా ట్రాన్సిట్ కారిడార్లను ఏర్పరచి, భారతదేశం ఖండాంతర వాణిజ్య మార్గాలతో అనుసంధానంగా ఉండేలా చేసేవారు. విభజనకు ముందు షరతుగా దీనిని ఉంచేవారు.కలాత్ (బలోచిస్తాన్) సంస్థానాన్ని భారతదేశంలో కలపడానికి వచ్చిన అవకాశాన్ని జవహర్‌లాల్ నెహ్రూ తిరస్కరించడం వ్యూహాత్మక లోపంగా మారింది. ఖాన్ ఆఫ్ కలాత్ చేసిన విలీన అభ్యర్థనను అంగీకరించి ఉంటే, గ్వాదర్ పోర్ట్ ప్రాప్తి, ఇరాన్--అఫ్గానిస్తాన్‌తో భౌగోళిక అనుసంధానం లభించేవి, భారతదేశ ఆర్థిక, భౌగోళిక పరపతి ప్రపంచానికి అనివార్యం కల్పించేది.సంస్థానాల విలీన ప్రక్రియను అంబేడ్కర్ మరింత కఠినంగా అమలుచేసేవారు. హైదరాబాద్ సంస్థానాన్ని 1948లో సర్దార్ వల్లభభాయ్ పటేల్ సైనిక చర్య ద్వారా విలీనం చేశారు. అంబేడ్కర్ నేతృత్వంలో ఇది మరింత ముందుగానే జరిగి ఉండేది.గోవా 1961 వరకు పోర్చుగీసు వలస పాలనలో కొనసాగడం అంబేడ్కర్ దృష్టిలో సరికాదు. ఆయన ఒక కచ్చితమైన కాలపరిమితి విధించి, అవసరమైతే తక్షణ చర్య తీసుకునేవారు. సార్వభౌమత్వం విషయంలో ఆయన ఏ మాత్రం రాజీపడేవారు కారు.ఒక ఆర్థికవేత్తగా, దూరదృష్టితో స్టేట్ సోషలిజం విత్ ప్రైవేట్ క్యాపిటలిజం అనే సిద్ధాంతంతో, 1991లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల మోడల్ ప్రవేశపెట్టేవారు. భూసంస్కరణలు, పారిశ్రామీకరణ, లేబర్ రైట్స్, నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్, ఆర్థిక విప్లవానికి నాంది పలికేవారు.చిన్న రాష్ట్రాలు, అభివృద్ధికి సోపానాలని ఆయన నమ్మకం. అందుకే ఆర్టికల్ 3లో పొందుపరిచారు అంబేడ్కర్. ఎలాంటి ప్రాణనష్టం, ఉద్యమాలు లేకుండా భాష ఆధారిత, ప్రాంత ఆధారిత చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఎప్పుడో జరిగేది. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఎప్పుడో ఏర్పడేవి. తెలంగాణ మొదట నుంచి ప్రత్యేక రాష్ట్రంగానే ఉండేది.

అంబేడ్కర్ మొదటి నుంచి మహిళా సాధికారత, సమాన హక్కులు, రాజకీయ, ఆర్థిక సమతుల్యత కోసం పోరాడారు. కేంద్ర మంత్రిగా ఆయన రాజీనామాకు కారణం మహిళా సాధికారత కోసం తాను ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్‌ను నెహ్రూ వ్యతిరేకించడమే.భారత్ బలంగా, ఐక్యంగా ఉండాలంటే, పోరాడి తెచ్చుకున్న స్వాతంత్ర్యం సురక్షితంగా ఉండాలంటే బలమైన కేంద్ర ప్రభుత్వం ఉండాలని అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారు. అందుకోసం ఫెడరేషన్ కాకుండా యూనియన్ ఆఫ్ స్టేట్స్‌గా అభివర్ణించారు. ఐక్యత కంటే ఏకతకు ప్రాధాన్యం ఇచ్చారు.బీసీ కమిషన్ ఏర్పాటుకు పట్టు పట్టారు. అలాగే రిజర్వేషన్ అనే పదం కాకుండా రిప్రజెంటేషన్ అనే పదం వాడారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య రిజర్వేషన్స్ ద్వారా భారత కులాల ఐక్యతకు, ఏకీకరణ కొరకు పాటుపడ్డారు. దురదృష్టవశాత్తు ఇందుకు నెహ్రూ సహకరించలేదు. విద్య విముక్తికి మార్గమని, ప్రజలందరికీ ప్రయోజనకరమైన విద్యనందించడం ప్రభుత్వ బాధ్యతగా అంబేడ్కర్ భావించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడే రెండో రాజధాని అవసరం అని, అందుకు హైదరాబాద్ అనుకూల ప్రాంతమని ఎప్పుడో అంబేడ్కర్ చెప్పారు. ఇప్పుడు భారత్ ఆలోచిస్తోంది. అందుకోసమే రాష్ట్రపతి శీతాకాల విడిదికి హైదరాబాద్ వేదిక అయ్యింది.ఒక సామాజిక సంస్కర్త, విద్యావేత్త, ఆర్థిక నిపుణుడు, న్యాయకోవిదుడు, రాజనీతిజ్ఞుడు, శ్రామికవర్గ సంస్కర్త, మహిళా సాధికారత సాధన ప్రదాత, నీటి నిపుణుడు, రాజ్యాంగ ప్రదాత, విదేశీ వ్యవహారాల నిపుణుడు, ముఖ్యంగా ప్రగాఢ దేశభక్తుడు అయిన అంబేడ్కర్‌ను కులం ఆధారిత రిజర్వేషన్ అంశానికి పరిమితం చేయడం శోచనీయం.అంబేడ్కర్ భారత తొలి ప్రధానిగా ఉన్నట్లయితే, ప్రజాస్వామ్యం, జనాభా నిర్మాణం, భౌగోళికత, ఆర్థిక ప్రగతి, వంశ పారంపర్య రాజకీయాలు... ఇవన్నీ మరింత స్పష్టంగా ఉండేవి. విభజన శాశ్వత సమస్యగా కాకుండా, ఒక ముగింపు దశగా మారేది. అంబేడ్కర్ కేవలం స్వతంత్ర భారతదేశాన్ని మాత్రమే ఊహించలేదు; న్యాయసమ్మతమైన భారతదేశాన్ని ఒక విశ్వగురువుగా భావించారు. అంబేడ్కర్ ప్రధానమంత్రిగా ఉండివుంటే సింగపూర్ లీ క్వాన్ యూ శైలిని పోలి ఉండేది. భారతదేశం ఇప్పటికే ఒక గ్లోబల్ సూపర్ పవర్ అయి ఉండేది. స్వతంత్ర భారతదేశ నాయకత్వాన్ని ఆయనకు దక్కకపోనివ్వడం వల్ల

# పాతర ఏరివేత అంత సులువుకాదు!

మొదటి పేజీ తరువాయి

హర్మూజ్ జలసంధిలో సాగర మందుపాతరలు (సీ మైన్స్) ఎగిసిపడుతున్నాయి. కీలకమైన ఈ నౌకాయాన మార్గాన్ని మూసేందుకు ఇరాన్ వీటిని భారీగా అమర్చింది. ఇప్పుడు అవెక్కడున్నాయో తెలియదంటోంది. ఈ నేపథ్యంలో వాటిని తొలగించేందుకు అమెరికా నౌకాదళం రంగంలోకి దిగింది. ఈ మందుపాతరలను అమర్చడం సులువే. వాటిని గుర్తించి, తొలగించడమే కష్టం. ఇది దీర్ఘకాల ప్రక్రియ. వ్యయ ప్రయాసలమయం.

**ఏమిటీ మందుపాతరలు?**

సీ మైన్స్ పాత పరిజ్ఞానమే. 14వ శతాబ్దంలోనే చైనాలో వీటిని వాడినట్లు ప్రాచీన ఆధారాలు చెబుతున్నాయి. ఇవి నౌకలు, జలాంతర్గాములను పేల్చేయడానికి వాడే విస్ఫోటక పదార్థాలు. శత్రువును నిర్దేశిత ప్రదేశంలోకి రాకుండా చూడటానికి లేదా నిర్దిష్ట ప్రదేశానికి శత్రువును పరిమితం చేయడానికి వీటిని ఉపయోగిస్తుంటారు.

ఎన్ని రకాలు?

సముద్ర మందుపాతరలను నౌకలు, విమానాలు, జలాంతర్గాముల ద్వారా మోహరించొచ్చు. వాటిలో పలు రకాలు ఉంటాయి.

కాంటాక్ట్ మైన్స్: నీటిలో నౌక తగిలినప్పుడు ఈ మందుపాతరలు విస్ఫోటం చెందుతాయి. వీటి మోహరింపు చాలా సులువు.

ఇన్‌ఫ్లూయెన్స్ మైన్స్: ఇవి అధునాతనమైనవి. పేలడానికి నౌక ఢీ కొట్టాల్సిన అవసరం లేదు. ఈ మందుపాతరలు సెన్సర్ల ద్వారా నౌకలను గుర్తించి, విస్ఫోటం చెందుతాయి.

ఉప్పునీటి గుండా కదులు తున్నప్పుడు నౌకలు ఉత్పత్తి చేసే స్థిర విద్యుత్ ఆధారంగా ఒకరకం మందుపాతరలు విస్ఫోటం చెందుతాయి.

అయస్కాంత మందుపాతరలు.. నౌకల ప్రయాణం వల్ల నీటి అయస్కాంత తీరుతెన్నుల్లో వచ్చే మార్పుల ఆధారంగా స్పందిస్తాయి.

నౌకలు చేసే ధ్వనులకు స్పందించి అకౌస్టిక్ మందుపాతరలు పేలతాయి.

నిర్దిష్ట రకం నౌక కదలిక వల్ల నీటి పీడనంలో వచ్చే మార్పునకు అనుగుణంగా ప్రెజర్ మైన్స్ పేలుతాయి.

కొన్ని మందుపాతరల్లో వీటన్నింటి కలయిక ఉంటుంది. అలాంటివాటిని గుర్తించి, నిర్వీర్యం చేయడం కష్టం.

రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చేసే మందుపాతరలు కూడా ఉంటాయి.

భిన్న లోతుల్లో..

డ్రిఫ్టింగ్ మైన్స్: వీటిని నీటిలో పెడతారు. అవి సాగర జలాల ప్రవాహాలకు అనుగుణంగా కదిలిపోతాయి.

మూర్డ్ మైన్స్: ఇవి చాలా పెద్దగా ఉంటాయి. లంగరుతో స్థిరంగా ఉంచుతారు. నీటి ఉపరితలానికి కొంచెం కింద ఇవి తేలియాడుతూ ఉంటాయి.

బాటమ్ మైన్స్: సాగర గర్భంలో వీటిని అమరుస్తారు. లక్ష్యంగా ఎంచుకున్న నౌకకు అనుగుణంగా ఇందులో పలురకాల సెన్సర్లను ఉపయోగిస్తారు.

లింపెట్ మైన్స్: ఇవి చాలా చిన్న మందుపాతరలు. గజ ఈతగాడు నీటిలో డైవింగ్ చేసుకుంటూ వెళ్లి నౌకకు అమరుస్తాడు. నిర్దిష్ట సమయం తర్వాత పేలేలా వీటికి టైమర్ పెడతారు.

**తొలగింపు రెండు రకాలు**

మైన్ స్వీపింగ్: ఇది పాత విధానం. ఇందులో ప్రత్యేక యుద్ధనౌక లేదా విమానానికి వెనుకభాగంలో పొడవైన తీగ లేదా ప్రత్యేక పరికరాలను ఏర్పాటు చేస్తారు. అది సాగరాన్ని ఒకరకంగా ఊడ్చుకుంటూ వెళుతుంది. ఈ క్రమంలో మందుపాతరలు తారసపడితే.. వాటి కేబుళ్లను తెంచేస్తుంది. ఫలితంగా అవి పైకి తేలియాడుతాయి. అక్కడ వాటిని నాశనం చేస్తారు.

మైన్ హంటింగ్: ఇది ఆధునిక విధానం. ఇందులో ప్రత్యేక పరికరాలు కలిగిన యుద్ధనౌకలు నేరుగా మందుపాతరలను వేటాడుతాయి. సోనార్‌ను ఉపయోగించి వాటిని గుర్తిస్తాయి. రిమోట్ వాహనాల సాయంతో వాటిని నాశనం చేస్తాయి. కొన్ని నౌకలు మైన్ స్వీపింగ్, మైన్ హంటింగ్ కూడా చేయగలవు. స్వయంచోదిత వాహనాలు సోనార్ సాయంతో సాగర గర్భాన్ని స్కాన్ చేస్తాయి.

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు



గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని

తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళు తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారు. తెలంగాణకు తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తాం అని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## నాతవరంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

మొదటి పేజీ తరువాయి

సభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో రాజధాని అమరావతి బిల్లుకు చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకమని తెలిపారు. గత ప్రభుత్వంలో దుర్వినియోగమైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం.. దళితవాడల అభివృద్ధికి వినియోగిస్తోందని వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అమాయక గిరిజనులు ఈ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. నేరగాళ్లు, రౌడీ మూకలపై పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, ఎన్డీపీఎస్ చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నెలల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో గంజాయి రవాణా, రౌడీయిజాన్ని పూర్తిగా అణచివేస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు.

## ఆర్టీసీలో సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఆర్టీసీ కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఉద్యోగుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాలకు సంబంధించిన అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని.. ఈ రెండు అంశాలు తప్ప మిగతా సమస్యలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని.. ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు పెండింగ్‌లో లేవన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామని తెలిపారు. సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు.

## కాంగ్రెస్ పార్టీయే తెలుగు ప్రజలను బంట్రోతులుగా చూసింది: కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి నష్టమని ఇన్ని రోజులు అన్నారని, జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచుతుంటే.. ఇప్పుడు కూడా వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.

“దక్షిణాదికి కీలక శాఖలు ఇవ్వట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతి పదవులు చేపట్టిన వెంకయ్యనాయుడు, సీపీ రాధాకృష్ణన్ దక్షిణాది వాళ్లు కాదా? ఎంపీ లక్ష్మణ్ ఉత్తరాదికి వలసపోతారని విమర్శిస్తున్నారు. రాహుల్ గాంధీ యూపీ వదిలిపెట్టి.. కేరళకు రాలేదా? దక్షిణాది సీఎంలు వెళ్తే.. రాహుల్ గాంధీ దిల్లీలో అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వట్లేదు. రాహుల్ గాంధీ ఆలోచనలు.. రేవంత్‌రెడ్డి డబ్బుతో కాంగ్రెస్ పార్టీ నడుస్తోంది.

జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేస్తే.. దక్షిణాదికి నష్టమని భావించే మోదీ కొత్త ప్రతిపాదన చేశారు. గతంలో ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు కేటాయించింది.. కాంగ్రెస్ పార్టీ కాదా? ఏ పార్టీ అధికారంలో ఉండాలనేది అంతిమంగా ప్రజలు నిర్ణయిస్తారు. ఏ రాష్ట్రానికీ నష్టం జరగకూడదనే 50శాతం నిష్పత్తిలో పెంచుతున్నారు. జనగణన పూర్తి కావడానికి చాలా సమయం పడుతుంది. ఈసారి జనగణనతోపాటు కులగణన చేస్తున్నాం. ఈ రెండూ పూర్తి కావడానికి సమయం ఎక్కువ పడుతుంది” అని కిషన్‌రెడ్డి అన్నారు.

# తెలంగాణలో తారెత్తిస్తున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు భగభగమంటున్నాడు. రాష్ట్రంలో వివిధ చోట్ల 42 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవాళ ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్‌తోపాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్.. బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. గురువారం నుంచి ఎండలు మరింత తారెత్తించే అవకాశమున్నట్లు వాతావరణశాఖ తెలిపింది.

## ఇకపై లోక్‌సభలో 850 స్థానాలు..?

మొదటి పేజీ తరువాయి

సీట్ల పెంపు దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయని సమాచారం. జనగణన తర్వాత అందులో వచ్చిన లెక్కల ఆధారంగా దామాషా ప్రకారం సీట్ల పెంపునకు అనుమతిస్తే ఉత్తర, దక్షిణ భారతదేశాల మధ్య తేడా వచ్చే అవకాశం ఉందని తొలినుంచి దక్షిణాది రాజకీయపార్టీలు ఆందోళన వ్యక్తంచేస్తున్న నేపథ్యంలో.. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్‌సభ, అసెంబ్లీ సీట్లు 50% పెంచాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనివల్ల అన్ని రాష్ట్రాలకూ ఇప్పుడున్న రాజకీయ ప్రాతినిధ్యం యథాతథంగా కొనసాగే అవకాశం ఉంటుందని సమాచారం.

సమావేశం కానున్న ఇండియా కూటమి..

నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై బుధవారం ఇండియా కూటమి నేతలు భేటీకానున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో ఈ సమావేశం జరగనుంది. బిల్లులో ప్రతిపాదించిన అంశాలపై సమాచారం అందిన నేపథ్యంలో.. వాటిపై చర్చించనున్నారు.

## కొన్ని దేశాలు డ్రోన్లు, హెలికాప్టర్ల సాయంతో సీ మైన్‌లను పసిగడుతున్నాయి.



ఛత్తీస్‌గఢ్‌లోని వేదాంత పవర్ ప్లాంట్‌లో భారీ పేలుడు (దీశ్రీఖర్ ఫ్ జూశీషవతీ జూశ్రీఖత్) చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది మృతి చెందగా.. 30మందికి పైగా కార్మికులు తీవ్ర గాయాలపాలైనట్లు అధికారులు వెల్లడించారు. మంగళవారం కార్మికులు పని చేస్తున్న సమయంలో బాయిలర్‌లో వైఫల్యం తలెత్తడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. వెంటనే కార్మికులు బయటకు పరుగులు తీయడానికి ప్రయత్నించడంతో ప్లాంట్‌లోపల తొక్కిసలాట వంటి పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో మరికొంతమంది గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 15 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్–అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు సిద్దిపేట కేంద్రంలోని మాడ్రన్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం ఏర్పాటు చేయబడింది. సిద్దిపేటలోని మెరీడియన్ , తులిప్స్, యస్ ఆర్ టెక్నో, అంబిటస్ , సిటిజన్, గ్రాను రంగదంపల్లి పాఠశాలల నుండి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అడిషనల్ డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్ , సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి , ఇన్స్పెక్టర్ వాసుదేవరావు , ట్రాఫిక్ సీఐ శ్రీ ప్రవీణ్ , ట్రాఫిక్ ఏసీపీ సుమంత్ కుమార్ మరియు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ , ఘా ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ విద్యార్థులతో కలిసి మానవహారం విద్యార్థులు, పోలీసులు, వాలంటీర్లు కలిసి హ్యూమన్ చైన్ ఏర్పాటు చేసి రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి ట్రాఫిక్ నియమాలపై చర్చించి, భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు లేఖలు రాస్తూ “నాన్నా... నాకు, అమ్మకు హెల్మెట్ కొనండి” అంటూ రోడ్డు భద్రతపై బాధ్యతను గుర్తు చేశారు. రోడ్డు భద్రత ఒక చట్టం మాత్రమే కాదు... అది మన జీవితానికి రక్షణ కవచం. పిల్లల కోసం మనం నియమాలు పాటిస్తేనే భవిష్యత్ సురక్షితం అవుతుందనీ, ప్రతి తల్లిదండ్రి, ప్రతి డ్రైవర్ బాధ్యతతో వ్యవహరించాలని అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్ సూచించారు. ‘అరైవ్ అలైవ్’ లక్ష్యం ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవడమని స్పష్టం చేశారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సురక్షితంగా రోడ్డు దాటే విధానం, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై బస్సుల్లో జాగ్రత్తలు పాఠశాలల వద్ద వేగ నియంత్రణ గురించి, మైనర్ల వాహన డ్రైవింగ్‌పై నిషేధం , ట్రిపుల్ రైడింగ్‌పై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ ఎఆర్



సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు. అలాగే సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి , ఇన్స్పెక్టర్ వాసు , ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ , ట్రాఫిక్ ఏసీపీ సుమంత్ కుమార్ మరియు ఇన్స్పెక్టర్ ఉపేందర్ (2 టౌన్), ఘా శంకర్ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం వాసి భాగ్య అలియస్ రూపిరెడ్డి మృతి..




మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 15 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో ఎన్కౌంటర్లో మహిళా మావోయిస్టు రూపీరెడ్డి మృతి సోమవారం ఉదయం జరిగిన ఎదురు కాల్పుల్లో మహిళా మావోయిస్ట్ రూపీ రెడ్డి మృతి చెందింది. మాచుపల్లి అడవుల్లో మావోయిస్టు నారాయణ సమాచారంతో కేంద్ర బాలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా ఎన్కౌంటర్ జరిగినట్లుగా పోలీసులు తెలిపారు సిద్దిపేట జిల్లా మిరిదొడ్డి మండలం ధర్మారం వాసి భాగ్య చతిస్గడ్ రాష్ట్రంలో కాంకేర్ జిల్లా చోటే భేటీగా అడవి ప్రాంతంలో అమరులైన సిపిఐ మోస్ట్ నాయకురాలు కామ్రేడ్ రంగబోయిన భాగ్య .రూపీకి విప్లవ జోహార్లు కగర్ పేరుతో బికారమైన సైనిక దాడి కగార్ లో భాగమైన ద్రోహులు. లొంగబాట్లు వీటన్నింటి మధ్య విప్లవ యోధురాలు కామ్రేడ్ భాగ్య రూపీ మాత్రం పోరాటం సాగించాలని నిర్ణయించుకొని ముందుకు సాగింది ముందు తరాలకు మార్గదర్శక నిలిచింది మిగిలిన కొద్ది మందైన సరే సరైన విప్లవ పంతాను నిలబెట్టాలని ఆశయంతో చివరి రక్తం బొట్టు వరకు ప్రజల కోసమే దార పోసింది కామ్రేడ్ భాగ్య రూపీ అమరహే. విప్లవ పతాకను ఎత్తి పట్టి ఇంట్లో పంపాను నిలబెట్టిన గొప్ప యోధురాలు గానే వచ్చే తరాలు కామ్రేడ్ రూపీని గుర్తు పెట్టుకుంటాయి.

# KCR CUP-2026తో క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి పెంపొందుతుంది..

**– రాజన్నసిరిసిల్ల జిల్లాలో...**
**– యువతను ప్రోత్సహించడానికే కేటీఆర్ ఎల్లప్పుడూ ముందుంటారు చందుర్తి మండల**
**– కెసిఆర్ కప్ టోర్నమెంట్ లో గెలిచిన విజేతకు ట్రోఫీ... నగదు బహుమతి ప్రధానం చేసిన దీతీం పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి**
**– చల్మెడ లక్ష్మీనరసింహారావు**

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 15 చందుర్తి మండల రిపోర్టర్.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువతను ప్రోత్సహించడానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఎల్లప్పుడూ ముందుంటారని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఖజ= జఖూ– 2026 టోర్నమెంటును నిర్వహిస్తున్నామని ఎతీం పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు అన్నారు

బుధవారం చందుర్తి మండలంలో కెసిఆర్ కప్ టోర్నమెంటు ఫైనల్లో చందుర్తి సూపర్ కింగ్స్ జం చందుర్తి టైటాన్స్ జట్లు తలపడగా చందుర్తి సూపర్ కింగ్స్ విజేతగా నిలిచింది. గెలిచిన టీంకు 50వేల నగదు బహుమతి, రన్నరప్ గా చందుర్తి టైటాన్స్ 20 వేల బహుమతి చల్మెడ చేతుల మీదుగా అందజేశారు.



మ్యాన్ ఆఫ్ ది సిరీస్ మధుకు 5వేల నగదు బహుమతి అందజేశారు. అలాగే రెండు జట్ల క్రీడాకారులకు మెడల్స్ ను అందజేశారు.

అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి లక్ష్మీనరసింహారావు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001లో కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తుచేస్తూ.... పార్టీ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా యువతను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ఈ టోర్నీని చేపట్టినట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో యువతను ప్రోత్సహించడానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఎప్పుడు ముందుంటారని తెలిపారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. గెలుపు – ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని తెలిపారు. ఈ టోర్నమెంట్ ను విజయవంతంగా ముగించిన మండల నాయకులకు, టోర్నమెంట్ నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మేకల ఎల్లయ్య, స్థానిక సర్పంచి చిలుక మల్లీశ్వరి అంజిబాబు, మరాటి మల్లిక్, నాయకులు తిప్పని శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్ బైరగోని రమేష్, దారం బాల్రెడ్డి, మాదాసు ప్రసాద్, ఎండి సమీర్, పోతరాజు నగేష్, ఎండి ఇస్మాయిల్, దుమ్మ ఆనంద్, భూక్య గబ్బర్ సింగ్, గసికంటి కిషన్, వట్టిమల్ల లక్ష్మణ్, చంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రసూలాబాద్ లో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**– జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 15
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆవిష్కరణ జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. పల్ల మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక విప్లవకారుడు భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వలన మనము ఈరోజు కులము మతము తేడా లేక ఉన్నామని రాజ్యాంగం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్ని వర్గాలకు రాజ్యాంగం గొప్ప వరమని ఈ దేశం సుభిక్షంగా ఉండటానికి కారణం అంబేద్కర్ అని కొనియాడారు. అలాగే గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు విగ్రహాలను కూడా ఆవిష్కరణ చేశారు. అంబేద్కర్ విగ్రహ దాత పచ్చిమడ్ల స్వామి గౌడ్ మరియు గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ ఉప సర్పంచ్ ఎర్రోళ్ల సుదర్శన్ అంబేద్కర్ సంఘం నాయకులు ఎర్రోళ్ల ఎల్లయ్య ఎర్రోల్ల రాజు ఎర్రోళ్ల బిక్షపతి, ఐనాపూర్ సర్పంచి కళ్యాణి కృష్ణ, సాంస్కృతిక సారధి కవి కళాకారుడు పిన్నింటి రత్నం, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గీసా బిక్షపతి, ఐనాపూర్ మాజీ సర్పంచ్ పబ్బోజు విజేందర్,నాయకులు తలారి కీర్తన కిషన్,మాజీ ఎంపీటీసీ ఆత్కూరి జయరాములు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**– ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 15
గంభీరావుపేట మండల రిపోర్టర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యక్రమంలో బుధవారం రోజు గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో మరియు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు “అరైవ్ – అలైవ్” అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ఐ అనిల్ కుమార్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. నిత్యం పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రాణనష్టాన్ని నివారించేందుకు ప్రజలు పాటించవలసిన కనీసం జాగ్రత్తలు వివరించారు ప్రయాణించే సమయంలో తప్పనిసరిగాసీటు బెల్టు పెట్టుకోవాలని వెంట డ్రైవింగ్ పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని మరియు హెల్మెట్ ధరించాలని ఇది ప్రాణరక్ష కవచంగా పనిచేస్తుందని సూచించారు మద్యం సేవించి డ్రైవింగ్ వద్దు మద్యం మత్తులో వాహనం నడపడం వలన డ్రైవర్ కాకుండా రోడ్డుపై వెళ్లే ఇతర అమాయకుల ప్రాణాలు కూడాపోతాయి అని హెచ్చరించారు డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్ మాట్లాడడం ఏకగ్రతను దెబ్బతీస్తుంది అది ప్రధాన కారణం అని స్పష్టం చేశారు సదస్సు అనంతరం రోడ్డు రవాణా నిబంధన తూచా తప్పకుండా పాటిస్తామని ప్రమాదరాహిత గ్రామంగా కృషి చేస్తామని అధికారుల సమక్షంలో గ్రామస్తులు అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పంచాయతీ వార్డు సభ్యులు స్థానిక నాయకులూ యువకులు, ఆశా వర్కర్లు మరియు గ్రామ పెద్దలు పెద్దసంఖ్యలు పాల్గొన్నారు



# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**– ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ .విజయలక్ష్మి**

మేకార్తిదినపత్రిక ఏప్రిల్ 15 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, లో 2026–27 విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీకి డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్ర క్రియ కొనసాగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.విజయలక్ష్మి, దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం ప్రభాకర్ సోమ వారం తెలిపారు. విద్యార్థులు రూ.200 రిజిస్ట్రే షన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాల న్నారు. మూడు దశల్లో సీట్ల కేటాయింపు ఉం టుందని, సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో అడ్మిషన్ తీసుకోవాలన్నారు.

**ముఖ్యమైన తేదీలు ఇలా..**

మొదటి విడతలో ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ పెట్టు కోవాలి. మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు ఉంటుంది.

రెండో దశలో మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలి. మే 30వ తేదీ సీట్ల కేటాయింపు ఉంటుంది.

మూడో విడతలో మే 31వ తేదీ నుంచి జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలి. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది.

మన కళాశాలలో బి ఏ- 120 సీట్లు, ఫిజికల్ సైన్స్ -60 సీట్లు, లైఫ్ సైన్స్-



60 సీట్లు బీకాం సీఏ -120 సీట్లు, బి.ఎఫ్.ఎస్. ఐ.-60 సీట్లు ఉన్నాయని తెలిపారు.

కళాశాలలో అడ్మిషన్ నమోదు కొరకు, 1. ఆధార్ తో లింకు ఉన్న ఫోన్ నెంబర్. 2. ఎస్ ఎస్ సి మెమో జిరాక్స్ 3. ఇంటర్మీడియట్ మెమో జిరాక్స్. 4. ఆధార ధ్రువీకరణ పత్రం ఒరిజినల్ 5. కుల ధ్రువీకరణ పత్రం 6. ఆధార్ కార్డు 7. పాస్పోర్ట్ సైజ్ ఫోటో (2) తదితర సర్టిఫికెట్లతో వి హెచ్ ఎల్ సి( వాలంటరీ హెల్ప్ లైన్) నమోదు చేసుకోగలరని తెలిపారు. అదేవిధంగా, ఎన్ఎస్ఎస్, డబ్ల్యూ ఈ సి, టి ఏ ఎస్ కె, సర్టిఫికెట్ కోర్స్ , లైబ్రరీ, ల్యాబ్స్ లాంటి వివిధ ఉన్నత విద్య సౌకర్యాలు మరియు ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహించి చదువుతోపాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నటువంటి విద్యా సంస్థ అని, నెట్, సెట్, పీహెచ్డీ లాంటి ఉన్నత అర్హత తో కూడిన అపార అనుభవం గల అధ్యాపకులచే విద్యా బోధన చేస్తున్న ఏకైక విద్యా సంస్థ అని ఇంటర్మీడియట్ పాస్ అయిన ప్రతి విద్యార్థి దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ లో గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని కళాశాలలో చేరగలరని ప్రిన్సిపాల్ గారు కోరారు.

# కాలేజ్ టాపర్‌కు గ్రామస్థుల సన్మానం.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 15
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



బైపీసీ మొదటి సంవత్సరంలో విశిష్ట ప్రతిభ కనబరిచి కాలేజ్ టాపర్‌గా నిలిచిన తంగనపల్లి రంజనికి గ్రామంలో ఘన సన్మానం జరిగింది. ఆకునూరు గ్రామానికి చెందిన తంగనపల్లి రాజు -- లావణ్య దంపతుల కుమార్తె అయిన రంజని 440 మార్కులకు గాను 400 మార్కులు సాధించి అందరి ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు దీజీ= కమిటీ సభ్యులు కలిసి రంజనిని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఆమె సాధించిన విజయాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, విశ్వేశ్ ,పోచయ్య, రాజు, హరి, అచ్యుత్, రవి, లింగయ్య, గ్రామ ప్రముఖులు, యువకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ సందర్శకులను అలరించిన ఎలుగుబంటి

వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్న అడవిశాఖ



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలవబడే నల్లమల్ల అడవుల్లో ఫర్హాబాద్ పెంట వద్ద తెలంగాణ టూరిజం ఏర్పాటు చేసిన సఫారీ సందర్శకులకు అరుదైన దృశ్యం కనిపించింది. అడవిలో సంచరిస్తున్నటువంటి ఒక ఎలుగుబంటి హఠాత్తుగా చెట్టెక్కి విన్యాసాలు చేస్తూ అందరినీ ఆకట్టుకుంది. ఈ అపూర్వ క్షణాలను చూసిన పర్యాటకులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ప్రకృతి అందాలను వీక్షించడానికి వచ్చినవారికి కనిపించడంతో పర్యాటకులు చేశారు. సందర్శకులకు కావలసిన అన్ని ఏర్పాటు చేసి తెలంగాణ టూరిజాన్ని మరింత అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రకృతి ప్రేమికులు కోరారు. అదేవిధంగా అప్పాపూర్ చౌరస్తా వద్ద మహిళలకు బాత్రూమ్స్ సదుపాయం, మంచినీటి సదుపాయం మరియు వెయిటింగ్ హాల్ సౌకర్యం కల్పించాలని అటవీ అధికారులను కోరారు.

# పదరా మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు.... అంబేద్కర్

మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలం వంకేశ్వరం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. అదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి ట్రాక్టర్ లో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అట్టడుగు వర్గాల వికాసానికి, దేశ నిర్మాణానికి అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని యువత పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత ఆశించిన సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంకేశ్వరం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మన్ననూరు గ్రామం కోనేరులో పడి అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించిన పోలీసులు



మేకార్తి దినపత్రిక,
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలోనీ శ్రీ వేణు గోపాలస్వామి దేవాలయం ఎదురుగా ఉన్నటువంటి పాత కోనేరులో మన్ననూర్ గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ యువకుడు మహమ్మద్ జహంగీర్ అనే వ్యక్తి అనుమాన స్థితిలో మృతి చెందాడు. కోనేరులో తేలి ఆడుతున్నటువంటి శవాన్ని చూసిన స్థానికులు అమ్రాబాద్ పోలీసులకు సమాచారం చేరవేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న అమ్రాబాద్ పోలీసులు శవాన్ని బయటకి తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన యువకుడు శనివారం నుండి కనిపించడం లేదనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మూడు రోజులుగా శవం కోనేరు నీటిలో ఉండడం వల్ల చాలా ఉబ్బిపోయింది. యువకుడి మృతి పట్ల గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్వాడి టీచర్లకు మొబైల్స్ మరియు విద్యార్థులకి యూనిఫామ్స్ పంపిణీ

జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 15
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
చేర్యాల మున్సిపల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 8వ పోషణ పక్వాడ సందర్భంగా ×జణూ ప్రాజెక్ట్ చేర్యాల లో హృదయస్పర్శి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు మరియు స్కూల్ పిల్లలకు యూనిఫామ్‌లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల పోషణ, విద్యా సేవలను మరింత బలోపేతం చేయడానికి ఈ మొబైల్స్ ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు అన్నప్రాసన (ప్రథమ ఆహారం) మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలను ఎమ్మెల్యే డాక్టర్






పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు.

చిన్నారులు సంతోషంగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని మరింత స్ఫూర్తిదాయకం చేశారు. పోషణ పక్వాడ (ఏప్రిల్ 9 నుంచి 23 వరకు) లో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ద్వారా బాల్య పోషణ, ప్రారంభ విద్యా సేవలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పిల్లల ఆరోగ్యం, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం, స్థానిక సంస్థలు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మంచి కార్యక్రమం ద్వారా చేర్యాల పట్టణ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలు మరియు పాఠశాలలు మరింత బలపడతాయని, చిన్నారుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా మారుతుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ,కౌన్సిలర్లు పిల్లల తల్లులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో రైతులందరికీ భరోసా కల్పించడమే మా లక్ష్యం

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 15
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ
రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలం పెద్దపహాడ్ ,గోపరాజు పల్లి వెంకిర్యాల , గానుగ పహాడ్ మరియు మరిగడి గ్రామాలలో ఐకెపి మరియు ౹ూజూ ల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలకు ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ విచ్చేసి ప్రారంభించి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదలకు, రైతులకు ,మహిళలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. రైతులకు సబ్సిడీలో అనేక పనిముట్లు అందజేస్తున్నాము ఈ ప్రభుత్వంలో.రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని మాయిచ్చర్ వచ్చే విధంగా చూసుకొని సెంటర్కు ధాన్యం తీసుకురాగలరని మనవి.రైతులు మద్దతు ధర కావాలంటే ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు తోటపల్లి రాజేశ్వరి,గద్ద చంద్రశేఖర్, శానబోయిన అనూష మహిపాల్, ఈర్ల అలేఖ్య నవీన్, కర్రె పరశురాం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, ౹ూవీజ డైరెక్టర్ నామాల శ్రీనివాస్,వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డు



సభ్యులు,నాయకులు తుపాకుల రాములు ,శ్రీధర్ రెడ్డి, ఈర్ల లక్ష్మణ్,ప్రసాద్,చిరంజీవి,నాగరాజు, శ్రీకాంత్ ,శ్రీను,కమలాకర్,ప్రవీణ్,రమేష్ ,వివిధ గ్రామాల రైతులు,మహిళలు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డును అందుకున్న ముక్కపల్లి రాజు మాదిగ

MRPS సిద్దిపేట జిల్లా అధ్యక్షులు

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 15
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రెండున్నర దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగ మాదిగ ఉపకులాల సమాన హక్కుల కోసం మరియు ఉమ్మడి దళితుల మరియు వివిధ సామాజిక పోరాటాలలో శ్రమించి వాటి ఫలాలను సమాజానికి అందించడంలో భాగస్వామి అయినందుకు రాష్ట్ర ప్రభుత్వ అవార్డులలో ఒకటైన దళిత రత్న అవార్డును భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి




సందర్భంగా
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సంక్షేమ మాతా శిశు దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దళిత అవార్డును ప్రభుత్వం ద్వారా ప్రకటించినందుకు అదేవిధంగా ఈ అవార్డుకు సహకరించిన

లిఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి
అవార్డును అందజేసిన లిదళిత రత్న అవార్డుల సృష్టికర్త సంగీతం రాజలింగంకి

ఈ అవార్డు రావడానికి ముఖ్యపాత్ర వహించిన లిమహనీయుల జయంతి ఉత్సవాల కు రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్ గా నియమించిన దొమ్మాటి సుదర్శన్ బాబు కి ప్రత్యేకమైన హృదయపూర్వకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత...

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 15 చందుర్తి మండల రిపోర్టర్.
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటించాలని చందుర్తి ఎస్సై జె. రమేష్ పేర్కొన్నారు. చందుర్తి మండలం మూడపల్లిౕూిూ పాఠశాలలో బుధవారం జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అరైవ్ అలైన్ రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం లో భాగంగా ఎస్సై జె. రమేష్ పోలీస్ సిబ్బంది తో పాల్గొని విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి సంవత్సరం రోడ్డు భద్రతా వారోత్సవాలను నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నమన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని కోరారు. డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ మాట్లాడటం నిషేధం అని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ, వాహనాలు



నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలకు అనుగుణంగా ఎంపిక చేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘ అభివృద్ధి సంస్థ యాక్షన్ ప్లాన్ పై సమీక్ష
- ప్రభుత్వ పథకాలకు నిబంధనలకు అనుగుణంగా అర్హులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

మేకార్తి దినపత్రిక,ఏప్రిల్ -15 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘ అభివృద్ధి సంస్థ (ఎస్సీ కార్పొరేషన్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన " డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ" సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఎస్సీ కార్పొరేషన్



ఎస్సీ యాక్షన్ ప్లాన్-2025-26 కి సంబంధించిన అంశాలు, మండలవారీగా లక్ష్యాలను కమిటీ ముందు ప్రవేశ పెట్టి వారి సంయుక్తంగా ఆమోదం పొందటం జరిగింది. అలాగే లబ్ధిదారుల ఎంపిక కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 గైడ్ లైన్స్ ప్రకారంగా "మండలస్థాయి ఎంపిక కమిటీ"ని ఏర్పాటు చేశారు. ఈడీ ఎస్సీ కార్పొరేషన్ కింద వ్యవసాయ రంగం ( సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్), పశు పోషణ రంగం ( 2 మిల్క్ అనిమల్స్), రవాణా రంగం ఈవీ త్రీ వీలర్స్ (గూడ్స్), ఈవీ త్రీ వీలర్స్ (ప్యాసింజర్స్), ఈవీ టు వీలర్స్ పరికరాలు సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. లబ్ధిదారుల, మండల స్థాయిలో లక్ష్యాల కేటాయింపు అన్నీ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో చేయాలని సూచించారు. సమావేశంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, జనరల్ మేనేజర్ (జిల్లా పరిశ్రమలు) హనుమంతు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక శాఖ అవగాహన సదస్సు



మేకార్తీదినపత్రిక: నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ కె నగేష్
తెలంగాణ అగ్నిమాపక శాఖవారు ఈరోజు ఆర్మూర్ బస్టాండ్ లో ప్రయాణికులకు మరియు అక్కడ ఉన్న సిబ్బందికి ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రమాదాల నివారణ కోసం సురక్షితమైన భద్రత కోసం అన్ని అంశాల పైన ఏ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బస్టాండ్ స్టేషన్ మేనేజర్ యాదగిరి సార్ మరియు =. పోచయ్యూాణజ గారు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

# దేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు అంబేద్కర్..

**- రాజ్యాంగ పరిరక్షణ దేశ పౌరులందరిదీ**
**- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

మేకార్తి దినపత్రిక
భారత రాజ్యాంగ నిర్మాత సకలజనుల సౌభ్రాతృత్వం కోరిన మహనీయుడు ప్రపంచంలోని చదువుల తల్లి సరస్వతి సుపుత్రుడు గా భారతదేశ ఖ్యాతిని విశ్వంలో నిలిపిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు.మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సీఐ ఆర్.సంతోష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు,స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లు పంపిణీ



చేశారు.అనంతరం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ తన జీవితాన్ని ధారపోసి మానవాళికి సర్వ హక్కులు అందించి అనగారిన వర్గాలకు అండగా నిలిచిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ, మండలిలో తీర్మానం చేసి చట్టబద్ధత కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి పంపిస్తే బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బీసీలు హక్కులు పొందకుండా బీజేపీ అడ్డుపడుతుందని మండిపడ్డారు.అంబేద్కర్ దేశ ప్రజాస్వామ్య పాలన కోసం అందించిన రాజ్యాంగం, బిజెపి కేంద్ర ప్రభుత్వ నియంత పాలనలో బంది కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులుగా అందరిదని మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బయ్య కుమార్ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బరుపట్ల కిరీటి,పరికరాల వాసు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్, దళిత సంఘ ముఖ్య నాయకుడు మహేందర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు జేపాల్, ఓబిసి నియోజకవర్గ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,మాజీ ఫ్యాక్స్ ఛైర్మన్ ఎరుగొండ రవీందర్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు కాడబోయిన రవి, రాజకుమార్, కాంగ్రెస్ నాయకులు రేవూరి జలంధర్ రెడ్డి, అలువాల రవి పవిత్ర దళిత సంఘాల ముఖ్య నాయకులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఒక దర్శనిక నాయకుడు, సాంఘిక సంస్కర్త

**- ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో జిల్లా సహ సంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ.**

మేకార్తి దినపత్రిక
భారతమాత ముద్దుబిడ్డ , భారతరత్న , రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక దార్శనిక నాయకుడు, సాంఘిక సంస్కర్త అని ఆర్ఎస్ఎస్ జిల్లా సహసంఘ చాలకులు ఎలగందుల సత్యనారాయణ కొనియాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ బాధ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎలగందుల సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ, తన అద్భుతమైన విద్యా విజయాల ద్వారా ఆ సవాళ్లను అధిగమించి రాజ్యాంగ రూపకర్త అయ్యారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యొక్క అత్యంత ప్రసిద్ధ నినాదం " చదువుకోండి, పోరాడండి, సంఘటితం అవ్వండి ." ఈ శక్తివంతమైన మూడు పదాల సందేశం సామాజిక సంస్కరణలకు స్ఫూర్తినిస్తుందన్నారు. మన దేశ అత్యున్నత చట్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన పోషించిన అసాధారణ పాత్ర కారణంగా డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడయారన్నారు. "స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వాన్ని బోధించే మతం పట్ల హిందూ శబ్దానికి . హిందుత్వానికి విస్తృతమైన సమగ్రమైన నిర్వచనం ఆ రోజుల్లోనే అంబేద్కర్ ఇచ్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. చివరగా అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించారని తెలిపారు.




ఈకార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ భానుచందర్ , విభాగ్ ప్రచార ప్రముక్ శంకరయ్య , మండల కార్యవాహ కామారపు ప్రసాద్ స్వయంసేవక బంధువులు పాల్గొన్నారు. మాధవ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కరీంనగర్లోని కేశవ నిలయం లో సమితి ప్రధాన కార్యదర్శి కామరపు ప్రసాద్, సభ్యులు ఎల్లశీకి జలపతి రావు సంఘ ప్రముఖుల సమక్షంలో కార్యక్రమం జరిగింది.

# భక్తి ముసుగులో 'మంచం' భాగోతం!

**- గుడుంబా నుంచి కోట్లకు పడగ.. దొంగ బాబా అరాచకాలపై ప్రజల ఆగ్రహం**
**- అమాయకత్వమే పెట్టుబడిగా అక్రమ సామ్రాజ్యం...**

మేకార్తి దినపత్రిక
నెక్కొండ: ప్రశ్నిస్తే చాలు విలేకరులపైనే బ్లాక్‌మెయిల్ అస్త్రం గతంలో 420 కేసులు.. జైలుకు వెళ్లినా మారని నైజం చర్యలకు సిద్ధమవుతున్న పోలీసులు.. సుమోటోగా స్వీకరించాలని డిమాండ్,అమాయక ప్రజల నమ్మకమే పెట్టుబడిగా,దైవ దర్శనం ముసుగులో సాగుతున్న ఒక దొంగ బాబా బండారం ఇప్పుడు జిల్లాలో కలకలం రేపుతోంది. ఒకప్పుడు గుడుంబా కాచి రైళ్లలో మోసిన వ్యక్తి.. నేడు వందల ఎకరాలకు అధిపతి ఎలా అయ్యాడన్నది మిస్టరీగా మారింది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపెల్లి పరిధిలోని ఇంద్య తండా (గుడి తండా) కేంద్రంగా 'మంచం బాబా' అలియాస్ గూగులోత్ లక్ష్మణ్ నాయక్ సాగిస్తున్న అరాచకాలపై బాధితులు



గళమెత్తుతున్నారు.అవతారమెత్తాడు ఇలా..గతంలో నక్సలైట్ గా పనిచేసి లొంగిపోయిన లక్ష్మణ్ నాయక్, తన కుమారుడి మరణం తర్వాత వ్యూహం మార్చాడు. చనిపోయిన తన కుమారుడే వేణుగోపాల స్వామి అవతారమెత్తి తనపై పూనుతాడని నమ్మబలికాడు.ఒక చింత చెట్టు కింద మొదలుపెట్టిన ఈ ప్రస్థానం, మంత్రాలు-తంత్రాల పేరుతో పేద ప్రజల రక్తాన్ని డబ్బుగా పీల్చుతూ నేడు కోట్లాది రూపాయల ఆస్తులు,దేవాలయాల నిర్మాణ స్థాయికి చేరింది. బ్లాక్‌మెయిలే ఆయుధం..ఈ బాబా అక్రమాలపై వార్తలు రాస్తున్న విలేకరులను సైతం భయభ్రాంతులకు గురిచేయడం ఇప్పుడు



చర్చనీయాంశంగా మారింది. తన అనుచరులుగా ఉన్న మరికొందరు విలేకరులతో ప్రెస్ మీట్లు పెట్టిస్తానని,అంతు చూస్తానని బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు తెరలేపారు. నిజంగా బాబా నీతిగా ఉంటే భయం ఎందుకు ప్రశ్నించే వారి గొంతు నొక్కడం ఎందుకు అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.నేర చరిత్ర ఘనం..ఈ దొంగ బాబా వెనుక భారీ నేర చరిత్రే ఉంది. 420 కేసులు, బ్లాక్‌మెయిల్ ఆరోపణలతో గతంలో చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదై నర్సంపేట సబ్‌జైలులో నెల రోజులకు పైగా రిమాండ్ ఖైదీగా గడిపాడు. దీనికి తోడు ఐనవోలు,వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లలోనూ ఈయనపై పలు కేసులు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అధికార పార్టీ అండతో అరాచకాలు సృష్టించిన బాబా, ఇప్పుడు మళ్లీ అదే బాటలో సాగాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. విశేష కథనం: అధికారులు నిద్ర వీడాలి! సమాజానికి ప్రమాదకరంగా మారుతున్న ఇలాంటి బాబాల ఆట కట్టించడంలో పోలీసులు, జన విజ్ఞాన సమితి వంటి సంస్థలు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మూఢనమ్మకాలపై గ్రామాల్లో ప్రచారం నిర్వహించి, ప్రజలను విముక్తులను చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే ఈ బాబా అడుగుజాడల్లో మరికొందరు దొంగ బాబాలు పుట్టుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి వివరణ: సూరిపెల్లి మంచం బాబా వ్యవహారంపై వస్తున్న కథనాలను గమనించాం. దీనిపై ఇప్పటికే నిఘా పెట్టాం.బాబా అక్రమాలు, బాధితుల ఫిర్యాదులపై లోతైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటాం. చట్టానికి ఎవరూ చుట్టం కాదు.

# నాడు తల్లిని నేడు తండ్రిని కోల్పోయిన స్నేహితురాలిని పరామర్శించిన అమీనాబాద్ మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థినిలు.

**- మూడు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత.**



మేకార్తి దినపత్రిక
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్న కుక్కల సింధు తండ్రి రాజు సోమవారం నాడు మరణించిన విషయం తెలుసుకున్న తన తోటి కళాశాల లో చదువుకునే స్నేహితులు మంగళవారం నాడు కలిసి పరామర్శించడం జరిగింది. అనంతరం మూడువేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తన తోటి చదువుకునే తమ స్నేహితురాలు చిన్నప్పుడే (నాడు)తల్లిని నేడు తండ్రిని కోల్పోవడం తమకు ఎంతో బాధ కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తమ స్నేహితురాలు కుక్కల సింధు ఆమె సోదరి రమ్యశ్రీ బాబాయ్ పిన్ని కుక్కల సుమలత మహేందర్, స్నేహితులు మన్నెం స్రవంతి, పంతంగి సమీరా,మర్ద వర్షశ్రీ ,మంద రచన ,చిలపాక వర్షిత, ముస్కు సింధుజ సీనియర్ పాత్రికేయులు మన్నెం వీరేందర్ రెడ్డి ,పంతంగి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి

**-డాక్టర్ అమృత్ రాంరెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఘనంగా జరుపుకున్నారు**



మేకార్తి దినపత్రిక
ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్మూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ అంబేద్కర్ జయంతి డాక్టర్ అమృత్ రాంరెడ్డి సిబ్బందితో డాక్టర్ అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకున్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి

మేకార్తి దినపత్రిక



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు టిఆర్ఎస్ ఆర్మూర్ పట్టణ శాఖ పూజా నరేంద్ర ఆధ్వర్యంలో ఈరోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరూ ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పూజా నరేందర్ సీనియర్ నాయకులు పూల సుధాకర్, రవి, దొండి శ్యామ్, కౌన్సిలర్లు గుంజిల్ పృథ్వి నదీమ్ నయీమ్, అజీమ్, నాయకులు మీరా, శ్రావణ్, అగ్గు క్రాంతి, టైసిన్ తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



మేకార్తి దినపత్రిక
గీసుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి పోలు రాజేంద్రప్రసాద్, మాజీ సర్పంచులు కోలా కుమార్ స్వామి, మేకల యాకబ్, దౌడు బాబు, మాజీ సొసైటీ డైరెక్టర్ దౌడు సునీల్, వార్డు మెంబర్లు పసుల యుగంధర్, పాకనాటి మధు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పసుల రాజేందర్, మాజీ వార్డు మెంబర్ దౌడు రాజేష్, రామ కుమారస్వామి, పశువుల శివ నారాయణ, టైగర్ రాజు, చలపర్తి వరుణ్, కంకణాల మల్లేశం, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

# ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు

మేకార్తి దినపత్రిక



ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136వ జయంతి ఉత్సవాలు మండల కేంద్రంతోపాటు పెద్ద ముప్పారం, కుమ్మరి కుంట్ల, రేపోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ 136 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు , కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుమ్మరి కుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కారుపోతుల సాయి దుర్గ అనిల్ ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దైద ఉప్పలయ్య, చిల్ల సహదేవ్, కోడి వెంకన్న, మద్దిరాల వీరస్వామి, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధికంగా 189 యూనిట్ల రక్త సేకరణ..

- రక్తదాతలను అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త
- ఐవిఎఫ్,కామారెడ్డి రక్తదాతల సమూహం,ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించిన కలెక్టర్



మేకార్తి దినపత్రిక

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కర్షక్ బి.ఎడ్ కళాశాలలో భారత రాజ్యాంగ రూపశిల్పి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),ఎస్సీ,ఎస్టీ జిల్లా ఉపాధ్యాయ సంఘం సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ. మహనీయుల జయంతి సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం, ప్రభుత్వ వైద్యశాలలోని చికిత్స పొందుతున్న వారి కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా రక్తదానం చేసిన వారికి హెల్మెట్లను అందజేసిన కామారెడ్డి రక్తదాతల సమూహము, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘాలను అభినందించడం జరిగింది.తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు వేసవికాలంలో రక్తం దొరకక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారికోసం మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజర్ బోర్డ్ చైర్మన్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడు అని,భారత రాజ్యాంగాన్ని రూపొందించి బడుగు బలహీన వర్గాల కోసం ఎంతగానో పాటుపడిన వ్యక్తి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం కొత్త ఆలోచనకు నాంది పడుతుందని,189 యూనిట్ల రక్తాన్ని అంబేద్కర్ జయంతి సందర్భంగా సేకరించడం రాష్ట్రంలోనే మొదటిసారి అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి రక్తదాన శిబిరాలను ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ఇప్పటివరకు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ఆధ్వర్యంలో ఆరు వేల యూనిట్ల రక్తాన్ని మూడు సంవత్సరాల కాలంలో సేకరించడం జరిగిందని చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంస పత్రాలను,హెల్మెట్ లను అందజేయడం జరిగింది.రక్తదానం చేసిన ఉపాధ్యాయులకు ప్రశంస పత్రాలను కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగల వెంకటి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్,ఐవిఎఫ్ రాష్ట్ర నాయకులు కట్ట రవి కుమార్,నరేష్,ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి రక్తదాతల సమూహా అధ్యక్షుడు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి వెంకటేష్, సలహాదారులు శనిశెట్టి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు ఎర్రం ఈశ్వర్,రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్,పర్ష వెంకటరమణ,జాలిగామ శ్రీకాంత్,కొత్త బీమ్ రాజ్,రాజన్న రాజయ్య, వంశీకృష్ణ,కాంబ్లీ కిషన్ వంశీకృష్ణ, ఎంఈఓ లు ఎల్లయ్య, జోసఫ్, రాజు,అంబేద్కర్ సంఘాలు యువజన సంఘాలు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

- జేబీపీ అధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు
- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం: అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైనా విద్యను ఆయుధంగా మలుచుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి,పోస్ట్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.చిన్నతనం నుంచి సామాజిక వివక్షను ఎదుర్కొన్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకున్నారన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిందని,భారత రాజ్యాంగం బలహీనవర్గాలకు రక్షణ కవచమని పేర్కొన్నారు.ప్రతీ ఒక్కరి ఇంట్లో ఖచ్చితంగా రాజ్యాంగ పుస్తకం ఉండాలని దాన్ని ప్రతీ ఒక్కరూ చదవాలని కోరారు.ఆయన రచనలు చదవడం వల్ల ఆయన ఆలోచన విధానం అర్థమవుతుందని ప్రతి ఒక్క భారతీయుడు అంబేద్కర్ రచనలను చదవాలని అన్నారు.అంబేద్కర్ తన చదువును,జీవితాన్ని పూర్తిగా అణగారిన వర్గాల అభివృద్ధికి అంకితం చేశారని ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు ఈ



కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లిఖార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,చెనిగరపు నిరంజన్ కుమార్,పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నిట్ట నర్సింహా రావుతదితరులు పాల్గొన్నారు

# గౌతమ్ పూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ కళ్యాణి ఎస్సై మనీషా
- రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేపించిన టూ టౌన్ ఎస్ఐ మనీషా



మేకార్తి దినపత్రిక

చుంచుపల్లి : భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతం పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌతమ్ పూర్ పంచాయతీ ప్రధమ పౌరురాలు సపవట్ కళ్యాణి టూటౌన్ ఎస్ఐ మనిషా పాల్గొన్నారు ముందుగా ముఖ్య అతిథులు వార్డు నెంబర్లు అంబేద్కర్ కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని దేశవ్యాప్తంగా అనేకమంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు వారన్నారు భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని విద్య ఆర్థిక నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దురదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందని భారత రాజ్యాంగ ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని అంబేద్కర్ అందరివాడని కులమత బేధాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వారు అన్నారు ఈ సందర్భంగా టూ టౌన్ ఎస్సై మనిషా మాట్లాడుతూ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొనడం నాకు చాలా సంతోషంగా ఉందని ఈరోజు ఆ మహనీయుడికి నివాళులర్పించడం అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని వారన్నారు అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించినారు వాహనం వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించినారు ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని వారు ప్రజలకు తెలియజేసినారు అనంతరం పంచాయతీ ప్రధమ పౌరురాలు అంబేద్కర్ ప్రాంగణంలో జండా ఆవిష్కరించడం జరిగింది. తదుపరి పిల్లలకు పెద్దలకు స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రాంతి డాన్ లక్ష్మణ్ పిసా మొబిలైజర్ పద్మ దళిత జర్నలిస్టు ఫోరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వార్తా తరంగాలు స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ వార్డు నెంబర్లు పంచాయతీ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆక్టోపస్ వద్ద చెట్టును ఢీకొని బోల్తాపడ్డ కారు

- స్వల్పగాయాలతో బయటపడ్డ వాహనదారులు

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పెంట సమీపంలోని ఆక్టోపస్ పాయింట్ వద్ద కారు చెట్టును ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వివరాల్లోకి వెళ్తే హైదరాబాదు సంబంధించిన వారు శ్రీశైలం దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఆక్టోపస్ పాయింట్ చూడడానికి వెళ్తున్న తరుణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మన్ననూర్ నుండి పాతాళ గంగ వరకు 52 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ త్వరగా ప్రారంభించాలని, ఈ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం వల్ల వన్య ప్రాణులను సంరక్షించవచ్చని అదేవిధంగా ప్రమాదాహిత ప్రయాణం కొనసాగించవచ్చని వాహనదారులు ప్రభుత్వాన్ని కోరారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం పనులు త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.



# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న పోచారం..



మేకార్తి దినపత్రిక

భారతరత్న, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని బస్టాండు ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్న బాన్సువాడ డీఎస్పీ, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, ఇతర ప్రముఖులు ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ.స్వాతంత్రం అనతరం పరిపాలన సౌలభ్యం కోసం భారతదేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని రచించిన రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ కోట్ల జనాభాతో, విభిన్న జాతులు, మతాలు, సంస్కృతులతో కూడిన భారతదేశంలో నేడు పరిపాలన ప్రజాస్వామ్య బద్ధంగా కొనసాగుతూ, అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయంటే అది రాజ్యాంగ స్ఫూర్తి అని అన్నారు.ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ భారత నిర్మాణానికి బాటలు వేద్దాం అని తెలిపారు.

# ఆరోగ్యమే - మహా భాగ్యం సర్పంచ్ ధర్మ తేజ..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రం లో మంగళవారం నాడు డా: బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నీ ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకృతి హాస్పిటల్ బాన్సువాడ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మ తేజ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మ తేజ మాట్లాడుతూ. శ్రీకృతి హాస్పిటల్ బాన్సువాడ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరం ముఖ్య ఉద్దేశం ప్రజలకు తెలుపుతూ ఆరోగ్యమే మహా భాగ్యం అని సూచించారు.ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ సర్పంచ్ అరిగే ధర్మ తేజ ను డా.మన్నే సాయిలు ఒ డా:సౌజన్య బహుజన ఉద్యోగులు శాలువ తో ఘనంగా సత్కరించి మెమెంటో అందచేశారు.ఈ కార్యక్రమం లో బహుజన ఉద్యోగులు ఖలీల్ అహ్మద్ క్యాకయ్య రాచయ్య పీరయ్య దండు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన బాలుడు గైని రన్వీర్..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల భూంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి అంబేద్కర్ సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలుడు గైని రన్వీర్ మాట్లాడుతూ. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆయన జీవిత చరిత్ర సమసమానత్వం కోసం మనకు కల్పించిన హక్కుల పట్ల వివరించడం జరిగింది. రాజ్యాంగ హక్కులను కాపాడుకుందామని యువకులు ఉన్నత స్థాయి విద్య ద్వారానే సమ సమానత్వం సాధ్యమవుతుందని ఆర్థికంగా అభివృద్ధి అయ్యే అవకాశం ఉందని విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు మరియు అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com